# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్

### గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



**మహబూబాబాద్,05డిసెంబర్,తరంగాలు:** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సీఎం రేవంత్ పాలన సాగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.గురువారం ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్,ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు,5 కే రన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి,ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల జిల్లా ఇంచార్జ్ బండి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, హాజరై జెండా ఊపి ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలి అంటే అందరూ వ్యాయామం,వాకింగ్, రన్నింగ్,యోగ చేయాలని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ క్రీడలకు క్రీడాకారులకు సంస్కృతికి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నారని చెప్పారు.పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో పట్టణ పుర ప్రముఖులు,వాకర్స్,ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,రన్ లో పాల్గొన్న సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ క్రీడా కప్ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

**బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ**
ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ బాగుండాలి అనే ఉద్దేశంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ముఖ్యమంత్రి చేపడుతుందని అన్నారు.గ్రామీణ పట్టణ ప్రాంత యువతి,యువకులు ఉన్నత చదువులతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు.ఈ 5కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 6,7 న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**నల్లబెల్లి,05డిసెంబర్,తరంగాలు:** విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ నల్లబెల్లి మండల విద్యా శాఖ అధికారిణి ఏ.వసంత కు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు ఎం. ఉషా,ప్రధాన కార్యదర్శి వి.రవి ఆధ్వర్యంలో మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ ఈనెల6,7 తేదీలలోజరిగే సమ్మె నోటీసును అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల గౌరవధ్యక్షులు సుద్దాల ఆనందం గురువారం కోరారు.నేటి ముఖ్యమంత్రి 2023 సెప్టెంబర్ 16వ తేదీన పిసిసి అధ్యక్ష హోదాలోమా ప్రభుత్వం ఏర్పడగానే టీ తాగే సమయంలోనే మీ సమస్యలు పరిష్కరిస్తామని. మిమ్ములను రెగ్యులరైజ్ చేస్తామని ఆనాడు చెప్పిన మాటను నెరవేర్చాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సరిత,భవాని, స్వర్ణలత,అరుణ,అరంజ్యోతి, జ్యోతి,ప్రభావతి విజయ్ కుమార్,సంధ్యారాణి,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

### కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో

## ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుక



ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**కేసముద్రం, డిసెంబర్ 5,( తరంగాలు)** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్ధన మందిరంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్ మరియు మాహబుబాబాద్ శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రీతా జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇశ్రాయిల్ దేశంలోని బెత్లహేములో కన్య మరియ గర్భము ద్వారా ఈ లోకంలో పుట్టడమే ప్రపంచమంతట క్రిస్మస్ వేడుకగా జరుపుకుంటున్నారు. లోకమంతటని సమానంగా ప్రేమిస్తున్నాడు కనుకనే భూమధ్య పురంలో జన్మించాడు అని అన్నారు.అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు కృప వలన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ,మండల ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి,అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు కుల మత బేధం లేకుండా అందరికీ అందేలా చూసుకుంటానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షం ఉండేది అని అన్నారు.అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు.అలాగే జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు అందరికీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం కేసముద్రం ఏ.యం.సి చైర్మన్ గంటా సంజీవరెడ్డి ,అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్, వసంతరావు, రాము రెడ్డి, యాదగిరి,పాస్టర్స్ ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్,జల్లె ఇశ్రాయేలు, కాతా ఫిలిప్, కొండబోయిన రూబేన్ పాల్,వల్లాల కాశ్మీనాథ్,పిల్లి సారంగపాణి,కాలెపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

### మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు

## ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో మేలు

**మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**




**నల్గొండ, 05డిసెంబర్,తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో రిజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి సమక్షంలో రీజియన్ పరిధిలోని నల్గొండ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆధార్ గుర్తింపుతో ఆర్టీసీ పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం నిరాటంకంగా కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకొని 3856.40 కోట్ల రూపాయలు ఆదా చేశారన్నారు అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 332.54 కోట్ల మంది మహిళలు ప్రయాణించి 14548.46 కోట్ల రూపాయలు ఆదా చేశారని అన్నారు.మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఏడాది కాలంలో 1389 కొత్త బస్సులు తీసుకురావడం జరిగిందని అన్నారు.మహాలక్ష్మి పథకం కోసం 822 నూతన బస్సులను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు.అందులో నల్గొండ రీజియన్ కు 96 కొత్త బస్సులు కేటాయించడం, బస్సు ఆన్ కాంట్రాక్టు విహార వివాహ శుభకార్యం లకు అద్దె బస్ లపై ధరలు తగ్గించడం జరిగిందనీ, నల్గొండ జిల్లాకు 75 ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో కేటాయించడం జరుగుతుందని,అన్ని బస్సులలో జీపీఎస్ అనుసంధానం చేశామని,బస్సు ఎక్కడ వుందో తెలుసుకొనే సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు.అన్ని బస్సు స్టేషన్ లలో ఉచిత టాయిలెట్ల సదుపాయం, మహిళల కోసం టాయిలెట్ బాక్సులు,అదనంగా కుర్చీలు,ఫ్యాన్లు,వాటర్ కూలర్స్ ప్రయాణికుల సౌకర్యార్ధం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఆర్థికంగా ముందుకు తీసుకుపోతుందని అన్నారు.అనంతరం ప్రయాణికులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని,దీని ద్వారా కొంత డబ్బును ఆదా చేసుకోగలుగుతున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు ప్రయాణాన్ని తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మహిళలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.యం(ఎం) శివశంకర్, రీజినల్,నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్,అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్,ఎం.ప్రభాకర్(ఎల్.ఓ.),విజిలెన్స్, ఆర్టీసీ సిబ్బంది,నల్గొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మోహన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.రమేష్ గౌడ్,ఆర్.టి.సి. ప్రయాణికులు,తదితరులు పాల్గొన్నారు.

### భూక్య సీతారాం భౌతిక దేహానికి నివాళులర్పించిన

## మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి

**తొర్రూరు, 05డిసెంబర్ (తరంగాలు )** :తొర్రూరు పట్టణం 5వ వార్డులోని దుబ్బ తండాకు చెందిన భూక్య సీతారాం గురువారం మృతి చెందాడు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల తొర్రుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ సీతారాం భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరితోపాటు పరామర్శించిన వారిలో బిజ్జల ప్రసాద్, వార్డు అధ్యక్షులు దేవేందర్, హేమంత్,నరేందర్ రెడ్డి, దుబ్బ తండా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకింగ్ రంగంలో అగ్రగామి
# వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు

**మహబూబాబాద్ లో వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ 8వశాఖ ప్రారంభోత్సవం**
**బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**





**మహబూబాబాద్,05డిసెంబర్ (తరంగాలు):**మహబూబాబాద్ లోని బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు 8వ శాఖను గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావులు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు బ్యాంకింగ్ రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు.1994 లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు 400 కోట్లు టర్నోవర్ పూర్తి చేసుకుందని తెలిపారు.త్వరలో జనగామ,వడ్డేపల్లి నూతన శాఖలు ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ వెంకటేశ్వర్లు,బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్,ముందడ వేణుగోపాల్, పాపిరెడ్డి ,కూరపాటి చంద్రమౌళి, మందా స్వప్న శ్రీనివాస్, హరినాథ్,బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు,బ్యాంకు సిబ్బందివ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకే
# రాజకీయాల్లోకి వచ్చా

**బిజెపి నాయకులు పిచ్చి కూతలు మానుకోవాలి**
**మీరు దోచుకొని,దాచుకున్నందుకే వర్దన్నపేట ప్రజలు బుద్ధి చెప్పారు**
**యువజన కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా**
**ఘన విజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**
**హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేఆర్ దిలీప్ రాజ్ ఘన విజయం**
**ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**వరంగల్ ,05డిసెంబర్,తరంగాలు:**గత పదేళ్ల రాక్షస నియంత పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రజలను ఆ కష్టాల నుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లోకి వచ్చారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భూకబ్జా, దోపిడిదారుల నుండి వర్దన్నపేట నియోజకవర్గ ప్రజలకు విముక్తి కలిగించేందుకు నేను రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు.హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన కేఆర్ దిలీప్ రాజ్ గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కు శాలువా కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ మాట్లాడుతూ

వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేఆర్ దిలీప్ రాజ్ అనే తనని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సైనికుడికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన తండ్రి కేఆర్ నాగరాజు వర్దన్నపేట ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే తను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, పార్టీ నియమనిబంధనలు పాటిస్తూ జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.అదేవిదంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు పార్టీలో ప్రభుత్వంలో రావాల్సిన నామినేటెడ్,తదితర పదవులు కష్ట పడిన కార్యకర్తలకు దక్కేలా చొరవ చూపుతానని తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రభుత్వానికి,యూత్ కాంగ్రెస్ నాయకులకు వారధిలా పనిచేస్తానన్నారు.

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ

వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన కేఆర్ దిలీప్ రాజ్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమిష్టి కృషి, అందరికి ఆశీర్వాదంతోనే ఇంతటి ఘనవిజయం దక్కిందని అన్నారు.గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఒక ఏడాది కాలంలో జరుగుతుందని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ,ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి,రైతు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసి ఎమ్మెస్పీ ధర ఇచ్చి అలాగే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు,అలాగే మహిళా అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల కోసం సుమారు 60 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.సీఎం రేవంత్ నాయకత్వంలో ఒక సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు.ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని సూచించారు.మంచి చేసే ఆలోచనతో గొప్ప మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లోకి వచ్చారని అలాగే తాను కూడా దోచుకుని దాచుకునేందుకు రాలేదని,ప్రజల సంక్షేమం కోసమే వచ్చానని తెలిపారు.గత ప్రభుత్వం లో వర్ధన్నపేట నియోజకవర్గ దళిత,బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని,ఆ గొప్ప ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ప్రజలందరు ఆశీర్వదించి గెలిపించి పంపిస్తే వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అన్నారు.స్కీంలను స్కామ్ లుగా మలుచుకొని అవినీతి అక్రమాలకు పాల్పడిన బిజెపి నాయకులు పిచ్చి కూతలు కుస్తున్నారని,ఖబర్దార్ బిడ్డ అంటూ హెచ్చరించారు.తను ప్రజాసేవ చేసేందుకే ప్రజల్లోకి వచ్చానని,అంతేకానీ మీలాగా ప్రజలను గాలికి వదిలేసి స్వార్థ రాజకీయాల కోసం బలి చేసే నాయకుడిని కాదని,తస్మాత్ జాగ్రత్త అంటూ మండిపడ్డారు.మాటలు మాట్లాడే ముందు ఒకసారి పునరాలోచించుకొని మాట్లాడాలని హితువు పలికారు.తనది దళిత నియోజకవర్గమని ముఖ్యమంత్రితో కొట్లాడి నియోజకవర్గానికి 3500 కాకుండా 5వేల ఇండ్లు ఇవ్వాలని కేటాయించాలని డిమాండ్ చేస్తూ తన నియోజకవర్గం గత పది ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని అన్ని శాఖల నుంచి ఎక్కవ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల గ్రామస్థాయి నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడి హత్యను ఖండించిన
# టిపిటిఎఫ్ మండల శాఖ

**విద్యార్థుల ప్రవర్తన బాధాకరం,దురదృష్టకరం**
**టిపిటిఎఫ్ నాయకులు చీకటి వెంకట్రామ్ నరసయ్య,గుండు సురేందర్**



**కేసముద్రం, డిసెంబర్ 5, (తరంగాలు)**తమకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి మరణానికి ఆ విద్యార్థులే కారణం అవడం ఉపాధ్యాయ లోకాన్ని దిగ్భ్రాంతికి లోను చేసిందని టి పి టి ఎఫ్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ నరసయ్య అన్నారు.గురువారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడి మృతికి సంతాపాన్ని,విద్యార్థుల తీరుకు నిరసనను టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాద్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నరసయ్య మాట్లాడుతూఆంధ్ర రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన ఏజాషు అహ్మద్ అనే సైన్సు ఉపాధ్యాయుడు కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారని,బుధవారం రోజున తను పాఠాలు బోధిస్తున్న తరగతి గదికి పక్కనే ఉన్న తొమ్మిదో తరగతిలో విద్యార్థులు గొడవపడడం గమనించి అక్కడకు వెళ్లి గొడవను సద్దుమణిగేలా చేయడానికి ప్రయత్నిస్తూ గొడవ కారకులైన విద్యార్థులను గట్టిగా మందలించాడని,దీంతో కూపోద్రిక్తులైన విద్యార్థులు దానిని అవమానంగా భావించి ఆ ఉపాధ్యాయుడి పై దాడికి పాల్పడడం,ఒక భయానక వాతావరణం సృష్టించడంతో భయాందోళనకు గురైన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దిగ్భ్రాంతి కర సంఘటన పట్ల ప్రభుత్వాలు మేధావులు ఉపాధ్యాయులు అందరూ ఆలోచించాలని అంతరించిపోతున్న విలువల పట్ల చర్చించాలని ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.అనంతరం టి పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే అతి స్వేచ్ఛ క్రమశిక్షణ రాహిత్యానికి దారి తీస్తుందని,ఈ క్రమశిక్షణ రాహిత్యమే విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు లాంటిదని ఆయన హెచ్చరించారు.గురువుల పట్ల విద్యార్థులు భయభక్తులు కలిగి ఉండాలని అప్పుడు మాత్రమే విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు.విద్యార్థుల ప్రవర్తన బాగా లేని సందర్భంలో వారిని మందలిస్తే వారి తల్లిదండ్రులు వచ్చి ఆ ఉపాధ్యాయుడిని తిట్టడం లాంటివి ఆ పిల్లల ముందే చేస్తే ఉపాధ్యాయుడు పట్ల ఆ పిల్లలకు చులకన భావం ఏర్పడి ఉపాధ్యాయుడి పట్ల భయాన్ని కోల్పోతున్నారని అన్నారు.అంతే కాకుండా ప్రభుత్వాలు చట్టాలు అన్నీ కూడా విద్యార్థులను దండించొద్దని చెప్పడం,మరియు సోషల్ మీడియా కూడా వారు వక్రమార్గంలో పోవడానికి కారణమవుతున్నాయని అన్నారు.భవిష్యత్తులో మంచి సమాజం ఏర్పడాలి అంటే అది కేవలం ఉపాధ్యాయుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందనే విషయాన్ని ఎవరూ మరువరాదన్నారు.విద్యార్థులను ఉత్తములు గా మార్చడం కేవలం గురువులతో మాత్రమే సాధ్యమని,వారిలో నైతిక విలువలను సామాజిక స్పృహను,సమాజం పట్ల తన బాధ్యతను గుర్తించగలిగేలా చేసే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమే అని గుర్తించాలన్నారు.అలాంటి వ్యక్తిని సమాజం గౌరవించినప్పుడే దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని,ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కావని అన్నారు.తప్పులు చేస్తే శిక్షించడానికి చట్టం ఉంటే అసలు తప్పులే చేయకుండా ఉంచడానికి ఉపాధ్యాయులు ఉన్నారనే విషయం కూడా మరవరాదన్నారు.9వ తరగతి విద్యార్థులే ఈ దుస్సంఘటనకు పాల్గొనడం అంటే అందరు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమనీ అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ కార్యదర్శి వీసం నరసయ్యతో పాటు ఉపాధ్యాయులు రమేష్,శ్రీను,లింగమూర్తి,సుధాకర్ శిరీష,పద్మ,నాగమణి రోజా రాణి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకిచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చాలి

**గోడిశాల వెంకన్న డిమాండ్**



**కేసముద్రం,డిసెంబర్ 5, (తరంగాలు)**గురువారం కేసముద్ర%శీ% మండలం అన్నారం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బండి దర్గయ్య అధ్యక్షతన జరిగింది.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలని డిమాండ్ చేసారు.ఓట్ల ముందు ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా హామీలు ఇవ్వడం,అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ మేనిఫెస్టోను అందులో ఇచ్చిన హామీలను పక్కకు పక్కనేయడం సబబు కాదన్నారు.మహిళలకు 2,500 లు పింఛన్లు పెంచి ఇవ్వాలి అన్నారు.గత 12 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎలా అర్హులు కావాలని పేదల పక్షాన ప్రశ్నించారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లోని ప్రచారానికి పరిమితమైందన్నారు.ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ప్రచారమే జరుగుతుందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆరు గ్యారెంటీలే ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని హితువు పలికారు.రాబోయే రోజుల్లో హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో చూర్ణ ఉప్పలయ్య,దూడపాక మల్లయ్య,దాసరి వెంకన్న,వల్లూరి శ్రీకాంత్,కూతాటి నరసయ్య,దూడపాక ఉప్పలయ్య,మదూరి సత్యనారాయణ,దాసరి సమ్మయ్యపాల్గొన్నారు